ప్రజాశక్తి

బుధవారం 12 జూన్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పిహెచ్‌సిలో డిఎంహెచ్ఒ తనిఖీ


తనిఖీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు :ఇందుకూరుపేట మండలం జగదేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య గారు సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు. మంగళవారం పిహెచ్‌సి సందర్శనలో భాగంగా సేఫ్ డెలివరీ క్యాలెండర్ ప్రకారం జూన్ నెలలో డెలివరీ కావలసిన గర్భవతులుకు ఫోన్ చేసి మాట్లాడారు. అదే విధంగా పిహెచ్‌సిలో కాన్పు జరిగిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పిహెచ్‌సిలో సేవలు ఏ తరహాలో ఉన్నాయో అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అనంతరం ఆషా డే సందర్భంగా వైద్య సిబ్బంది

పలు గ్రామల్లో పోలీసుల కవాతు


కవాతు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల ఫలితాలు వెల్లడి అయిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా చేసుకోని ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ ఆదేశానుసారం జిల్లాలోని పలు గ్రామాలలో కేంద్ర సాయుధబలగాలు(సిఆర్‌పి), స్థానిక పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్(పోలీసు కవాతు) నిర్వ హించారు. శాంతిభద్రతలు పరిరక్షణే ద్యేయంగా సమస్యాత్మక ప్రాంతాలలో ప్రధాన రహదారులు, కూడళ్లలో పోలీసు కవాతను నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం డిఎస్‌పి, స్థానిక సిఐల పర్య వేక్షణలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, ముఖ్యంగా యువత అల్లరు, ఘర్షణ, వివాదాలకు దూరంగా ఉండాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ జీవించాలన్న ఆలోచనతో కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఒక్కరు ఎవరు..?


రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేడు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. విజయవాడలో జరిగే ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుంచి 3300 బయల్దేరి వెళ్లారు. నూతన మంత్రి వర్గంలో మాజీ మంత్రి, నెల్లూరు ఎంఎల్ఎ పి.నారాయణకు బెర్త్ దాదాపు ఖరారైనట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లా నుంచి మరో ఒకరికి మంత్రి పదవి ఇస్తారా? లేదా? అనే అనుమానం కలుగుతోంది. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామ నారాయణరెడ్డి, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. నేడు ఉదయం అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. ఎవరికి వారు తమకేనని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లా నుంచి ప్రమాణస్వీకారానికి పెద్దఎత్తున కదలి వెళ్లారు. ఒక్కో ఎంఎల్ఎకి 20 వివిఐపి, 130 విఐపి, పాస్‌లు జారీ చేశారు. ప్రతి నియోజకవర్గం నుంచి నాలుగు ఆర్‌టిసి బస్సుల్లో గ్రామ స్థాయి నాయకులు కదలి వెళ్లారు..

- నారాయణకు బెర్త్ ఖరార్
- ముగ్గురు మధ్య దోబుచూలాట
- రెండో మంత్రి పదవి ఇస్తారా? ఇవ్వరా?
- నేడు నూతన మంత్రివర్గ ప్రమాణస్వీకారం
- జిల్లాలో భారీ ఏర్పాట్లు
- జిల్లా నుంచి 3300 మందికి ఆహ్వానం

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి

నూతన ప్రభుత్వంలో మంత్రివర్గ ఏర్పాట్లపై జిల్లాలో ఉత్కంఠ కొనసాగుతుంది. మంగళవారం రాత్రి వరకు సమాచారం అందలేదు. మంత్రివర్గంలో మాజీ మంత్రి పి. నారాయణ పేరు దాదాపు ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్‌డిఎలోని జనసేన, బిజెపి ప్రభుత్వాలకు ఆరు మంత్రి పదవులు ఇస్తారనే ప్రచారం ఉంది. మిగిలిన వాటిలో ఆయా సామాజిక వర్గాలకు ప్రాతినిత్యం కల్పిస్తారని తెలుస్తోంది. సంబంధించి ఏర్పాటు కానున్న ఎన్‌డిఎ ప్రభుత్వంలో మంత్రి పదవులు ఎవరికి వరిస్తాయోననే ఉత్కంఠ సాగుతోంది. నేడు రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎన్. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత నూతన మంత్రి వర్గం ఏర్పాట్లు జరుగు తున్నాయి. జిల్లా నుంచి నలుగురు నేతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. తమ ప్రయత్నాలు

▶ 2లో


ఆనం రామనారాయణరెడ్డి


సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి


కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

బంగినపల్లి @ రూ. 70 వేలు ▶ 8లో

'అపోలో'లో అరుదైన శస్త్ర చికిత్స ▶ 2లో

అటవీ సంపద అక్రమ తరలింపు ▶ 8లో



పాదయాత్ర చేస్తున్న ఇంటూరి అభిమానులు

ఇంటూరి అభిమానుల పాదయాత్ర

ప్రజాశక్తి-కందుకూరు :ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించి సిఎంగా చంద్రబాబునాయుడు సిఎంగా ప్రమా ణస్వీకారం చేయనున్నడం, ఎంఎల్ఎగా ఇంటూరి నాగేశ్వరావు 20 ఏళ్ల తర్వాత కందుకూరులో టిడిపి జెండా ఎగురవేయడాన్ని పురస్కరించుకుని అభి మానులు మొక్కు తీర్చుకునేందుకు కందుకూరు అంకమ్మ తల్లి ఆలయం నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. నాలుగో రోజు కోవూరు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నుంచి బయలుదేరింది. ఈ పాద యాత్రలో అబ్బూరి వేణు, అబ్బూరి చందు, మధిర బ్రహ్మరూప్, పి పవన్, మద్దెల సాయి, వేములూరి సాయి, వేములూరి బ్రహ్మం, వేంకట్, రమణయ్య, సంపత్, శ్రీను, ప్రకాష్ పాల్గొన్నారు.

సంఘీభావం

కందుకూరు నియోజకవర్గములో 20 ఏళ్ల తర్వాత టిడిపి తరపున ఇంటూరి నాగేశ్వరరావు గెలిచినందుకు ఇంటూరి నాగేశ్వరావు అభిమానులు మొక్కు తీర్చుకునేందుకు కందుకూరు అంకమ్మ తల్లి ఆలయం నుంచి తిరుమలకు పాదయాత్ర నాలుగవ రోజు నెల్లూరు దాటి యాత్రలో ఉన్న నేషనల్ హైవే పై కందుకూరు నియోజకవర్గ నాయకులు మంగళవారం సంఘీభావం తెలిపారు. కందుకూరు నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ మున్నా, చెర్లోపాలెం టిడిపి నాయకుడు బూసి హరిబాబు. మద్దులూరి రమణయ్య, కందుకూరు మత్స్య కారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు, పాద యాత్రలో ఉన్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అభిమానులను గా సత్కరించారు.

పిహెచ్‌సిలో డిఎంహెచ్ఓ తనిఖీ

మొదటి పేజీ తరువాయి

ఆశావా లంటీర్లతో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేకించి సీజనల్ వ్యాధులు, అడల్ట్ బి సి జి వ్యాక్సినేషన్ కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిహెచ్‌సి పరిధిలో ఏ తల్లి ఏ బిడ్డ చనిపోకుండా గర్భవతులను పూర్తిస్థాయిలో ఫాలోఅప్ చేయాలని మాత మరణాలు శిశు మరణాలు జరగకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. గర్భవతులను 12 వారాల్లోపు గుర్తించడంతో పాటు, ఆరోగ్య పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించుకొనే విధంగా చైతన్యం కల్పించాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులను గుర్తించడంతోపాటు, హై రిస్క్ కేసులకు ట్రాన్స్పోర్ట్ ఫెసిలిటీ పై కూడా దష్టి సాదించాలన్నారు. వంద శాతం ఏఎన్సి రిజిస్ట్రేషన్స్ జరగాలని సిబ్బందికి సూచించారు. స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్, న్యూ బోర్న్ స్టెబిలైజేషన్ యూనిట్ గురించి అవగాహన కలిగి ఉండాలని అవసరమైతే ఆ కేంద్రాలకు తరలించాలన్నారు. బిడ్డను ఐదు సంవత్సరాల వరకు తల్లి రక్షణలో ఉండాలని, కమ్యూనికేబుల్ నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ పై ప్రజల్లో అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి ఆశ వాలంటీర్స్ కు సూచించారు. అన్ని జాతీయ కార్యక్రమాల్లో మంచిగా సేవలందిస్తున్న ఆశావాలంటీర్లను అభినందించారు ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ రావు, హెల్త్ సూపర్వైజర్లు రమా, సతీష్ బాబు, ఫార్మసీ ఆఫీసర్ చంద్రశేఖర్ సీసీలు రామకష్ణారెడ్డి, సందీప్ వైద్య సిబ్బంది ఆశా వాలంటీర్లు పాల్గొన్నారు

ఒక్కరు ఎవరు..?

మొదటి పేజీ తరువాయి

తాము చేస్తున్నారు. మంగళ వారం విజయవాడలో ఎన్‌డిఎ శాసనభ పక్ష సమావేశం పూర్తి చేశారు. రాత్రికి విజయవాడ వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో చంద్రబాబు నాయుడు తన నివా సంలో మంత్రి వర్గ కూర్పునకు సంబందించి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

ఒక్కరు ఎవరు..?

రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కోసం జిల్లాకు చెందిన ఎంఎల్ఎలు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నట్లు సమాచారం. చంద్రబా బునాయుడు, నారా లోకేష్‌ను కలిసిన నేతలు తమకే అన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. . రాష్ట్ర కేబినెట్‌లో మాజీ మంత్రి పి. నారాయణ పేరు దాదాపు ఖారైనట్లు విశ్వసనీయ సమాచారం. 2014 టిడిపి ప్రభుత్వంలో నారాయణకు ఎంఎల్‌సి పదవి ఇచ్చి, మున్సిపల్‌శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. అదే సమయంలో అమరావతి అభివృద్ధిలో ఆయన కీలకంగా వ్యవహరించారు. రాజధాని కోసం 33 వేల ఎకరాలు స్వీకరించడానికి, రాజధాని నిర్మాణ సమయంలోనూ ఆయన కీలకంగానే ఉన్నారు. సిఆర్‌డిఎకి ఒక మంత్రిత్వశాఖగా చేస్తారా? మున్సిపల్ శాఖలోనే కొనసాగిస్తారా అనే చర్చసాగుతోంది. నారాయణకు మంత్రి పదవి దాదాపు ఖరారైందని ఆయన అనుచరులు, పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకు సంబందించిన నారాయణ అనుచరులు పెద్దఎత్తున విజయవాడ బయల్దేరి వెళ్లారు. సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన ప్రయత్నాల్లో ఉన్నారు. సీనియర్ నేతగా, తనకు చివరి అవకాశం కావడంతో ఆయనకు వస్తుందని ఆశిస్తున్నారు. పార్టీకి ఎప్పటి నుంచో పెద్దగా ఉన్న ఆయన అనేక ఇబ్బందులు పడి ఎంఎల్ఎ సీటు తెచ్చుకున్నారు. ఇప్పుడు సీనియర్ నేత జాబితాలో ఉన్నారు. ఆత్మకూరు ఎంఎల్ఎ మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తనకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే సంకేతాలిచ్చినట్లు తెలుస్తోంది. ఇదే చివరి అవకాశం కావడంతో తనకు ఇస్తారని ఆశపడుతున్నారు. స్పీకర్ పదవి ఇస్తారనే ప్రచారం సాగుతోంది.గతంలో వైసిపిలోకి వెళ్లి చంద్రబాబునాయుడుపై అనేక విమర్శలు చేయడంతోపాటు, పార్టీకి గతంలో కొంత నష్టం చేశారని ఆపార్టీ నేతలంటున్నారు. సీనియర్ నేతగా, శాసనసభ, చట్టాల పట్ల అనుభవం ఉన్న వ్యక్తిగా తన పేరును పరిశీలిస్తారని ఆయన భావిస్తున్నారు.

. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేరు వినిపిస్తోంది. వైసిపి నుంచి బయటకొచ్చి ఆపార్టీని ఇరకాటంలో పెట్టడంతోపాటు, టిడిపి నేతలకు నూతనోత్సాహం ఇచ్చారు. ఇప్పటికే నారా లోకేష్‌ను కలిశారు. ఆయన కూడా శ్రీధర్‌రెడ్డిపట్ల సానుకూలంగా ఉన్నారనే సమాచారం అందుతోంది. శ్రీధర్‌రెడ్డి, ఆనం రామానారాయణరెడ్డి ఇద్దరు వైసిపి నుంచి వచ్చిన నేతలని పార్టీకి పనిచేసిన సీనియర్లకే మంత్రి పదవి వస్తుందని కొందరు ఆంటున్నారు. నలుగురు నేతలు మంత్రి పదవి కోసం పోటీపడుతుండగా నారాయణకు ఒకే అయినప్పటికీ మరో ఒక్కరు ఎవరు అనే ప్రశ్న వస్తుంది. జిల్లాకు మరో పదవి ఇస్తారా లేదా ఒక్కరితోనే సరిపెడతారా అనే సందేహాలున్నాయి. ఏం జరుగుతుందో మరికొన్ని గంటలు వేచి చూడాల్సిందే.

ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 12న బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా కందుకూరు శ్రీ వెంగమాంబ కళ్యాణమండప, గుడ్లూరులోని శ్రీ గొల్ల కాంతయ్య కళ్యాణమండపంలో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, కందుకూరు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వీక్షించాలని కోరారు.



జనసేన నాయకులతో హరిప్రసాద్ భేటి

ప్రజాశక్తి - లింగసముద్రం :ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను లింగసముద్రం మండల జనసేన అధ్యక్షులు అంగులూరి నరసింహారావు మర్యా దపూర్వకంగా కలిశారు. మంగళవారం తిరుపతిలో ఆయన్ని కలిసి శు భాకాంక్షలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అఖండ విజయం సాధిం చింది. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో జన సైనికులు వీరోచితంగా పనిచేసి జనసేన పార్టీకి అఖండ విజయాన్ని అందిం చారన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం జనసైనికులు శక్తివంచన లేకుండా పనిచేశారన్నారు. జనసేన పార్టీ అభివద్ధికి అందరూ పని చేయాలని ఆ విధంగా అధినాయకుడు అడుగుజాడల్లో నడవాలని నరసింహారావుకు సూచించారు.

వైద్యులకు సన్మానం



ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పెద్ద బజారులోని స్కందపురి శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ ప్రెసిడెంట్ బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా వారిని సన్మానిం చారు. వారు మాట్లాడుతూ మన తోటి ఆర్య వైశ్యులు,వారు గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న వివిధ రకాల సేవలను గుర్తిస్తూ ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకోవడం సమాజంలో మేము చేసే సేవా కార్యక్రమాల బాధ్యతను పెంచిం దన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. స్కందపురి వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రెసిడెంట్ బి వెంకట సత్యనారాయణ, కోదండ రామాలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు గ్రంధి శ్రీనివాసులు, అలవాల మాధవ, పేటేటి కష్ణ, నీలిశెట్టి రాజా,శీతాళం విప్ర నారాయణ,,సుధాకర్, చీదెళ్ల రాజా, కొత్తూరు సుధాకర్ రావు, చలంచర్ల సుబ్బారావు, మహేంద్ర ఉన్నారు.

'అపోలో'లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు

క్లిష్టతరమైన ఆపరేషన్లకు నెల్లూరు అపోలో హాస్పిటల్ కేరాగా నిలుస్తుందని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, ప్రముఖ కార్డి యాలాజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అపోలో ఆసు పత్రిలో జరిగిన విలేకర్ల సమా వేశంలో వారు విజయవంతంగా పూర్తి చేసిన శస్త్ర చికిత్స విధానాన్ని వెల్లడించారు. ప్రకాశం జిల్లా శింగరా యకొండకు చెందిన నాగేశ్వరరావు(70) గత కొంత కాలంగా ఆయాసం, దగ్గు, ఛాతి నొప్పితో బాధపడుతూ పలు ఆస్పత్రులలో చికిత్స చేయించుకున్న ఫలితం కనపడలేదన్నారు. ఈ క్రమంలో అతను చికిత్సల నిమిత్తం నెల్లూరు అపోలోకు వచ్చారన్నారు. అత్య వసర విభాగంలోని వైద్యులు పరీక్షలు చేయగా ఆక్సిజన్ పల్స్ శాతం 80, హార్ట్ రేట్ 130, కిడ్నీ ఫంక్షన్ 2.3గా గుర్తిం చారన్నారు. అనంతరం ప్రముఖ కార్డియాల జిస్టు చిర్రా భక్తవత్సలరెడ్డి సూచనల మేరకు పూర్తి స్థాయిలో పరీక్షించగా అతని గుండెలో ఉండే(కవాటము) మూసుకొని ఉండటాన్ని గుర్తించామన్నారు. వైద్యులు, టెక్నిషియన్లు నిర్వహించిన పరీక్షల్లో గుండెకు రక్తం సరఫరా చేసే కవాటం వాస్తవానికి ఐదు సెంటీమీటర్లు ఉండాల్సి ఉండగా కేవలం.7 సెంటీమీటర్లు కుంచుకుపోయిందన్నారు. ఈ కారణంగా గుండె బాగా బలహీన పడి ఉండటాన్ని గుర్తించి పేషెంట్‌ను వారం రోజులు పాటు ఐసిలో ఉంచి చికిత్సలు అందజేశామన్నారు. బాధితుడికి ఆపరేషన్ 30 శాతం రిస్క్ తో కూడిన విషయ మన్నారు. కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకెళ్ళి వారి అంగీకారంతో ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ ఆపరేషన్ కాలు నరం ద్వారా వాలును గుండె కవాటము వద్ద అమర్చామన్నారు. పేషంట్ గుండెను పేస్ మేకర్ ద్వారా నాలుగు సెకండ్లు పాటు గుండె పనిచేయకుండా ఆపి కాలు నుంచి వాలును పొజిషన్‌లోకి తీసు కొచ్చామన్నారు. గత 15 ఏళ్లుగా యుఎస్, యూరప్ దేశాలలో వివిధ పద్ధతుల ద్వారా ఆపరేషన్ డాక్టర్లు చేస్తున్నారన్నారు. గత పది ఏళ్ల నుంచి ఇండియాలో కేవలం మహాన గరాలలో మాత్రమే ఈ ఆపరేషన్లు పరిమితయ్యాయన్నారు. నెల్లూరు అపోలో హాస్పిటల్ లో ఇది రెండోదన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ఎమర్జెన్సీ మరియు ఐసీయూ హెడ్ డాక్టర్ శ్రీనివాస్, కార్డియో తోరాసిక్ సర్జన్లు డాక్టర్ విజ్ఞ చరణ్, డాక్టర్ మధు, కార్డియా లాజిస్టులు డాక్టర్ షర్మిలి, డాక్టర్ నాగభూషణం, యూనిట్ హెడ్ బాలరాజు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి
బుధవారం 12 జూన్ 2024

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ప్రజాశక్తి-కావలి

సమాజంలో బాల కార్మికులు పెరుగుతున్నారని దీని కోసం పౌర సంస్థలు నిరంతరం కృషి చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి. బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాల కొండారెడ్డి పేర్కొన్నారు. జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. తల్లిదండ్రుల అవగాహన లోపం వల్ల వీధిలో తిరుగుతున్న బాల బాలికలను పాఠశాలలో


బాలకార్మికులతో మాట్లాడుతున్న దృశ్యం

చేర్పించి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి లెక్క లేనన్ని చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ బాల కార్మికవ్యవస్థ పెరుగుతూనే ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పౌర సంస్థలు కలిసికట్టుగా కృషి చేసి, బాలల హక్కులను పరిరక్షించి, బాలబాలికలను పాఠశాలకు పంపాలని కోరారు. సమాజంలో బాల బాలికలను హోటళ్లలో గాని, ఫ్యాక్టరీల్లో గాని, షాపుల్లోగాని, పనిచే యించు కోవడం నేరమన్నారు విద్యాహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంపొందించి, బాల బాలికలను ఉన్నత విద్యను అభ్యసించ డానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. దీని కోసం మేధావులు, ఉద్యోగులు, తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలని తెలిపారు.

పిఎసిఎస్‌కు కావల్ రెడ్డి గుడ్‌బై

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసీఎస్) చైర్మన్ పదవికి కావల్ రెడ్డి హరిచంద్ర రెడ్డి గుడ్ బై కొట్టారు. డైరెక్టర్ల పదవులకు మద్దిన వెంకట సుబ్బానాయుడు, ఈదూరు రామాచార్యులు రాజీనామా చేశారు. పేడూరు సొసైటీకి తూపిలి ఉదయ్ కుమార్ రెడ్డి రాజీనామా చేశారు. సభ్యులు తిరవళ్లూరు ఈశ్వరయ్య రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీనామా పత్రాలను చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఇ.వరప్రసాద్, వి.రమణమూర్తిల ద్వారా దివిజినల్ కో ఆపరేటివ్ ఆఫీసర్‌కు అందజేశారు. టీపీ గూడూరు చైర్మన్ కోడూరు, టీపీగూడూరు సొసైటీ చైర్మన్ పదవికి వైసీపీ నాయకులు కావల్ రెడ్డి రాజీనా మా చేయడంతో ఖాళీ అయిన ఆ స్థానంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ చెర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చినబాబి రెడ్డిని నియమితులవుతా రన్న ప్రచారం మండలంలో జరుగుతోంది. గతంలో సొసైటీ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి చినబాబి రెడ్డి ఎంతో కృషి చేశారు. ఈ నేపథ్యంలో రైతులు చినబాబి రెడ్డికి చైర్మన్ పదవిని కేటాయించాలని కోరుతున్నారు.


మాట్లాడుతున్న కావల్‌రెడ్డి

విద్యుత్ రంగంలో

కార్మికులందరిని రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-కావలి

విద్యుత్ రంగంలో పనిచేసే కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని యుఇఇయు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు డిమాండ్ చేశారు. కావలిలోని యుఇఇయు ఆఫీస్‌లోబుధవారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కావలి డివిజన్ జనరల్ బాడీసమావేశం నాగార్జున అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సూరిబాబు మాట్లాడుతూ, విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులను అందరిని రెగ్యులర్ చేయాలని, సబ్ స్టేషన్లలో వాచ్‌మెన్ లను యథావిధంగా కొనసాగించాలని, మీటర్ రీడర్స్ కు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, 2022 పి. ఆర్.సి. అరియర్స్‌ను వెంటనే చెలించాలని



మాట్లాడుతున్న యుఇఇయు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు

డిమాండ్ చేశారు. అదేవిధంగా కావలి డివిజన్ లో సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలిపారు సుమన్ మాట్లాడుతూ కార్మికులు అందరికి ఒకే విధంగా వేతనాలు చెలించాలని సీపీడీసీఎల్ 12.02.2021 లోపల చేరిన కార్మికులకు పాత వేతనాలు ఇవ్వాలని ఇచ్చిన ఆర్డర్ ను ఎస్.పి.డి.సి.ఎల్. లోను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా అర్హులైన వాచ్ మెన్‌లను షిఫ్ట్ ఆపరేటర్‌లుగా విధుల్లోకి తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కావలి ఎస్.పి.ఎం.లో పనిచేసే కార్మికులు యూనియన్‌లో చేరడం జరిగింది. అనంతరం 17 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పిట్టి నాగార్జున, కోశాధికారిగా శ్రీని వాసులు, డిప్యూటీ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా రమేష్, శ్రీనివాసులు, రమణారెడ్డి, రసూల్, సహాయకార్య దర్శులుగా హరి, జీవన్, ప్రభాకర్, రవీంద్ర, వెంకటేశ్వర్లు, ఏసోబ్, రమణయ్యలను ఎన్ను కున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఈ కమిటీ కార్మిక సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని కార్మికులు అందరు జిల్లా కమిటీ ఇచ్చే పిలుపులో పాల్గొనాలని తెలిపారు.


సమావేశానికి హాజరైన కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ఎన్‌డిఎ సమావేశానికి ప్రశాంతిరెడ్డి హాజరు

ప్రజాశక్తి-విడవలూరు

విజయవాడ లో జరిగిన ఎన్డీఏ శాసన సభా పక్ష సమావేశంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఎన్డీఏ శాసన సభా పక్ష నేతగా నారా చంద్రబాబు నాయుడును, అచ్చెన్నాయుడు ప్రతిపా దించగా, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బలపరిచారు. ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్డీఏ శాసన సభా పక్ష నేతగా నారా చంద్రబాబు నాయుడు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్డీఏ శాసన సభా పక్ష నేతగా చంద్రబాబు ఎంపిక పట్ల వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా, రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


సమావేశానికి హాజరైన కావలి ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి

కావలి ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి హాజరు

ప్రజాశక్తి-కావలి

విజయవాడలో మంగళవారం జరిగిన ఎన్డీఏ శాసన సభా పక్ష సమావేశంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఎన్డీఏ శాసన సభా పక్ష నేతగా నారా చంద్రబాబు నాయుడుని జనసేన అధినేతపవన్ కళ్యాణ్ బలపరిచగా. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎం.పి. దగ్గుబాటి పురంధేశ్వరి బలపరిచారు. ఈ ప్రతిపా దనను ఎన్.డి.ఏ. ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్డీఏ శాసన సభా పక్ష నేతగా నారా చంద్రబాబు నాయుడుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్డీఏ శాసన సభా పక్ష నేతగా చంద్రబాబు ఎంపిక పట్ల కావ్య క్రిష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పాస్‌లు లేకుంటే వెళ్లొద్దు

ప్రజాశక్తి-కావలి: గన్నవరం సమీపాన బుధవారం జరగనున్న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు పాస్‌లు పొందిన వారు తప్ప, మిగిలిన వారు ఎవరూ వెళ్లి ఇబ్బందులకు గురి కావద్దని కావలి డిఎస్‌పి. వెంకటరమణ ఒక ప్రకటనలో కోరారు. ఎవరైనా వెళ్లితే పార్కింగ్ సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమైన ప్రదేశాలలో ప్రమాణ స్వీకారాన్ని వీక్షించమని కోరారు.

రామచంద్రరావుకు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-కావలి

కావలిలో సీనియర్ పాత్రికేయుడు సిద్ది జయ ప్రతాప్‌రెడ్డికి లోకం పోకడ రామచంద్రుని రామచంద్ర రావు స్మారక అవార్డును నిర్వాహకులు మంగళవారం అందజేశారు. ప్రజాసమస్యల పరిష్కారంలో "లోకం పోకడ" పత్రిక చేసిన కృషి మరువలేని దని, సంపాద కుడిగా వ్యవస్థాపకుడుగా రామచంద్రుని రామచంద్రరావు పత్రికా రంగానికి చేసిన సేవలు అభినందనీయమని పలువురు కొని యాడారు. రామచం ద్రరావు ఏడవ వర్ధంతి సందర్భంగా సీనియర్, కాలమి స్ట్ డాక్టర్.ఎస్.బాబురావు అధ్యక్షతన జరిగిన అవార్డు ప్రదా నోత్సవ సభలో పలువురు ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. పత్రిక రంగంలో వివిధపోటీలను ఎదుర్కొంటూ చిన్న పత్రిక అయిన పదునైన కథనాలతో నిర్మాణతమైన విశ్లేషణతో నిజమైన జర్నలిజ మంటే చూపించారని పలువురు పేర్కొన్నారు. ఆయన స్మారకంగా రామచంద్రరావు పేరుతో ఇచ్చే స్మారక అవార్డును సీనియర్ పాత్రికేయుడు జయ ప్రతాప్ రెడ్డికి అందజేయడం ఆనందంగా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. రామచంద్రరావు సోదరుడు పట్టాభి రామారావు, కుమారుడు రామకృష్ణ ఆధ్వర్యంలో అవార్డును చిన్న పత్రికల సంఘం రాష్ట్ర మాజీ కన్వీనర్ జనోపకారి మస్తాన్, సీనియర్ పాత్రికేయుడు నున్న మురళి, తదితరులను సత్కరించి పదివేల రూపాయల నగదు అవార్డు, మెమెంటోలను బహూ కరించారు. కార్యక్రమంలో డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ టివి రావు, లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడి, రెడ్ క్రాస్ చైర్మన్, డాకారపు రవిప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 140 / 2022

Union Bank of India, Muthukur, SPSR Nellore District, represented by its **Branch Manager** - Plaintiff

Vs

Pabbareddy Sujathamma - Defendant

Notice to Defendant

Pabbareddy Sujathamma,
W/o **Prabhakar Reddy,**
residing at Narikellapalli,
Beside Rama Mandir, Muthukur Mandal,
SPSR Nellore District- 524344.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే03-07-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the III Addl. District Judge : Nellore
E.P.No. 74 / 2023

Arbitration Case No. 953 / 2021
M/s. Shriram City Union Finance Ltd., Branch Office at Nellore-1, Rep. by its G.P.A. Holder **A. Ramana Reddy** ... Award - Holder

Vs

1. **Atmakur Chandra Sekhar**
2. **A.Lakshmi**
3. **I.Venkata Ram Mohan Rao** ... J.Drs

Notice

To,
JDR-1. **Atmakur Chandra Sekhar,** S/o **Siva Ramaiah,** residing at D.No.13-423, Panthulavari Street, Chinna Bazar, Jonnalagadda Vari Street, Nellore (Dt).,

పై నెంబరున అవార్డు హోల్డర్ 1వ జెడిఆర్ తాలూకు స్థిరాస్తిని జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21 రూల్ 54 (1A) నోటీసు నిమిత్తం **తే21-06-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Abdul Samath, B.Com., B.L.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
బుధవారం 12 జూన్ 2024

ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిన తమ్ముళ్లు

- జిల్లా నుంచి 3300 మందికి ఆహ్వానం - ప్రభుత్వం 32 బస్సులు ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రిగా నాలుగో సారి ప్రమాణస్వీకారం చేస్తున్న నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని నేరుగా వీక్షించడానికి జిల్లా నుంచి పెద్దఎత్తున తెలుగు తమ్ముళ్లు కదలివెళ్లారు. మంగళవారం రాత్రి ప్రతి నియోజకవర్గం నుంచి ఆహ్వానం అందిన నేతలు బస్సులు, కార్లలో విజయవాడ వెళ్లారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల నుంచి ఒక్కో నియోజకవర్గానికి డిఆర్‌డిఎ అధికారులు నాలుగు ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేశారు. మొత్తం 32 బస్సులు బయల్దేరాయి. ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తున వెళ్లారు. ప్రతి నియోజకవర్గానికీ 20 వివిఐపి, 130 విఐపి, 20 కారు పాస్‌లను కలెక్టరేట్ నుంచి అధికారులు ఎంఎల్ఎ కార్యాలయానికి అందజేశారు. డిఆర్‌డిఎ అదికారులు ఏర్పాటు చేసిన ఆర్‌టిసి బస్సులు ఆయా నియోజకవర్గాలకు బయల్దేరి వెళ్లారు. మంగళవారం రాత్రి 10 గంటలకు ఇక్కడ నుంచి బయల్దేరారు. ఉదయం మంగళగిరిలోని సికె కన్వెక్షన్ సెంటర్‌లో బస ఏర్పాట్లు చేశారు. అక్కడ నుంచి సభ వద్దకు వెళ్లి అక్కడ నుంచి తిరిగి వచ్చేలా ఏర్పాట్లు చేశారు. సుమారు 3300 మంది వరకు ఆహ్వాన పత్రాలు అందజేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సిఎం ప్రమాణ స్వీకార ఏర్పాట్లను వీక్షించేలా భారీస్క్రీన్లు ఏర్పాట్లు చేశారు. అధికారులు దానిని పర్యవేక్షిస్తున్నారు. టిడిపి, జనసేన, బిజెపి నేతలు ప్రమాణ స్వీకార సమయంలో భారీ ఎత్తున సంబరాలు చేసుకోడానికి ఏర్పాట్లు చేశారు. బాణ సంచా, స్వీట్లు, పూలతో హల్‌చల్ చేయడానికి సిద్ధమయ్యారు.



ఏర్పాటు చేసిన బస్సులు

12, 13 వార్డుల్లో విజయోత్సవ సంబరాలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి గెలుపొందడంతో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 12, 13 వార్డుల్లో మంగళవారం సాయంత్రం ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ చల్లా రవికుమార్ రెడ్డిని ఆహ్వానించారు. అరుంధతీయపాలెం తెలుగుతమ్ముళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సంబరాలలో చల్లా రవికుమార్‌రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి గెలుపు కోసం కష్టపడిన 12, 13వ వార్డు ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగు తమ్ముళ్ల గడ్డం వెంకటేష్, మనోహర్, పెంచలయ్య, ఓంకార్, కార్తీక్, శ్రీకాంత్, రాయణ, సుధాకర్, మనోజ్, పద్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతల పూజలు



ప్రజాశక్తి-ఉదయగిరి

శాసనసభ్యులు కాకర్ల సురేష్ విజయంపై టిడిపి నేతలు అమీన్‌పీర్ పెద్ద దర్గాలో వారి మొక్కులను తీర్చుకున్నారు. మంగళవారం కడప జిల్లాలోని అమీన్‌పీర్ పెద్ద జరగాలో ఉదయగిరి మండలంలోని దాసరపల్లి పంచాయతీ ముస్లిములు పెద్దసంఖ్యలో పాల్గొని కాకర్ల సురేష్ గెలుపు ఖాయం కావడంతో వారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ తమ పంచాయతీ ఆరాధ్య దైవం జాఫర్ ముహుద్దీన్ నేతృత్వంలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు విజయం అనంతరం ఇలా దైవదర్శనం చేసుకొని వారితో మొక్కలను తీర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఉదయగిరి ఉప్పుటూరి పెద్ద వెంకటయ్య ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి గుడిలో 101 టెంకాయలు కొట్టి వారి మొక్కను కూడా తీర్చుకున్నారు. ఉదయగిరి ప్రాంత అభివృద్ధి సేవామూర్తులైన ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలుపొందడంపై ఈ మొక్కలను తీర్చుకున్నామన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి నాయకత్వంలోనే ఉదయగిరి అభివృద్ధి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌తోనే సాధ్యమవుతుందని వెంకటయ్య ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్, అశోక్, ఆవుల పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

రెండు పూరిళ్లు దగ్ధం

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని వూటుకూరు బండెంకాయ గుంట ఎస్‌టి కాలనీలో నిరుపేదలైన ఎండేటి పోలయ్య భార్య ఎండేటి వెంకమ్మ ఇంటి వద్ద వంట చేసుకుంటూ ఉండగా విపరీతంగా గాలితోలి పూరిళ్లు దగ్ధమయ్యాయి. మంటలు అదుపు చేయలేక పక్కనే ఉన్న మరో పూరిల్లు కాలిపోవడంతో వీరికి సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు అనుకుంటున్నారు. మండలంలోని అధికారులు స్పందించి వారికి ఆర్థిక సహాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.




దగ్ధమైన పూరిళ్లు

ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబు



ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం మంగళవారం రాత్రి విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. బుధవారం అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం అనంతరం బాధ్యతలు చేపడుతుండడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ కూడా అస్తవ్యస్తం చేస్తూ జగన్మోహన్ రెడ్డి దుష్ట పరిపాలన అంతమొందించి అరాచకపాలనకు చరమగీతం పాడి నూతన ప్రజాప్రభుత్వం ఏర్పాటవుతుండడం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక మండలంలోని ఎంపిడిఒ ఆఫీస్ విద్యుత్ దీపాలతో అలంకరించారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా మండలంలోని ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాలు మంగళవారం విద్యుత్ కాంతులతో శోభాయమానం గా వెలుగుతున్నాయి. ఈ సందర్భంగా బోగోలు మండలంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి బోగోలు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో బోగోలు మండలంలోని సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు.



ప్రజాశక్తి-విడవలూరు

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అతి సుందరంగా విద్యుత్ దీప అలంకరణ ఏర్పాటు చేసి అలంకరించారు. గ్రామాల్లోని ప్రజలందరూ ప్రభుత్వ కార్యాలయాలు ఇంత సుందరంగా అలంకరించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారానికి ఇది ఒక గుర్తుగా ఉందని తెలుగు తమ్ముళ్ల అన్నారు.

వలంటీర్లు లబోదిబో..!

- 4447 మంది రాజీనామాలు
- అప్పుడే ఆమోదించిన ఎంపిడిఒలు
- ఇప్పుడు ముఖం చాటేస్తున్న వైసిపి నేతలు

వైసిపి ఎంఎల్ఎలు, నేతల అత్యుత్సాహం వలంటీర్ల పాలిట శాపంగా మారింది. గత ప్రభుత్వంలో గ్రామంలో ప్రతి 50 కుటుంబాలకూ ఒకరు. పట్టణ ప్రాంతాల్లో ప్రతి వంద కుటుంబాలకు ఒక వలంటీరు చొప్పున నియమించారు. అనేక నిబంధనలు పెట్టి, వైసిపి నేతల సిఫార్సులతో పోస్టులు పొందారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపికి అనుకూలంగా ఉన్నారనే ప్రచారం జరగడంతో వైసిపి నేతలు, ఎంఎల్ఎలు వారి వద్ద బలవంతంగా రాజీమానాలు చేయించారు. మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అవుతారని మీ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి రాజీనామాలు చేయించారు. జిల్లాలో 13,500 మంది వలంటీర్లు ఉండగా, అందులో 4447మంది రాజీనామా చేశారు. ఇప్పుడు టిడిపి ప్రభుత్వం రావడం, జీతం రూ.10వేలు పెంచుతామని చెప్పడంతో లబోదిబో అంటున్నారు. వైసిపి నేతలు ఇళ్లవద్దకు వెళితే మాకు సంబంధం లేదంటూ ముఖం చాటేస్తున్నారు. వలంటీర్లు లబో దిబో అంటున్నారు...

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి ఎంఎల్‌లు, నేతలు చేసిన పనికి వలంటీర్లు కన్నీళ్లు పెడుతున్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు అమలు చేయడానికి గ్రామ సచివాలయ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామం పరిధిలో వలంటీర్లను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఉంటే స్థానిక వైసిపి నేతలు సిఫార్సు చేసిన వారికి ఎంఎల్ఎ ఆమోదంతో పోస్టులు ఇచ్చారు. ప్రతి నెలా రూ.5 వేలు గౌరవవేతనం ఇచ్చారు. స్థానిక నేతలు చెప్పడంతో వారు చెప్పినట్లు నడుచుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాలంటీర్లు అందరూ మా కార్యకర్తలే అని, పదేపదే చెప్పారు. ఎన్నికలు సమీపించడంతో వాలంటీర్లకు ఎన్నికలు ముగిసేవరకు పక్కన పెట్టాలన్న టిడిపి విజ్ఞప్తితో రెండు నెలలు పింఛన్ నేరుగా ప్రభుత్వం బ్యాంక్‌ల ద్వార అందజేశారు. ఇదే అదునుగా భావించిన వైసిపి నేతలు జిల్లా వ్యాపితంగా వలంటీర్లను రెచ్చగొట్టారు. తాము తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నామని, జగన్‌మోహన్ అన్నకు పని చేస్తామని ప్రకటించారు. అప్పట్లో వైసిపి నేతలు మళ్లీ జగన్ అధికారంలోకి వస్తారని, రాజీనామా చేస్తే మళ్లీ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికారు. దీంతో జిల్లా వ్యాపితంగా వలంటీర్లు అత్యుత్సాహం ప్రదర్శించి రాజీనామాలు చేశారు. మార్చి 16 నుంచి మే 23 వరకు జిల్లాలో పెద్ద ఎత్తున ఎంపిడిఒలకు రాజీనామాలు అందజేశారు. కొందరు జగన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

4447 మంది లబోదిబో...!

వైసిపి నేతల మాటలు నమ్మిన వలంటీర్లు ఇప్పుడు లబోదిబో అంటున్నారు. గ్రామాల్లో వలంటీర్లు పనిచేసుకొని కుటుంబానికి కొంత ఆదరవుగా ఉన్నారు. ఇప్పుడు ఆ పని పోయింది.జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. మా సంగతేమిటని గ్రామాల్లోని వైసిపి నేతలు, పట్టణాల్లోని కార్పొరేటర్లు, కౌన్సిలర్ల వద్దకు వలంటీర్లు వెళ్లి అడిగితే మాకు సంబంధం లేదని సమాధానం చెబుతున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఇస్తున్న రూ.5 వేలను రూ.10 వేలు చేస్తామని ప్రకటించారు. ఇప్పుడు టిడిపి అధికారంలోకి రావడంలో తమ పరిస్థితి ఏమిటో అర్థంకాక టిడిపి నేతల చుట్టూ తిరుగుతున్నారు. జిల్లా వ్యాపితంగా 13,500 మంది వలంటీర్లు ఉన్నారు. అందులో 4405 మంది రాజీనామా చేశారు. 42 మంది వైసిపికి ప్రచారం చేయడంతో అధికారులు టెర్మినెట్ చేశారు. మొత్తం 4447 మందికి పక్కన పెట్టారు. అప్పట్లోనే ఎంపిడిఒలు రాజీనామాలకు ఆమోదం తెలిపారు. అత్యధికంగా ఆత్మకూరు రూరల్ 134 మంది, ఆత్మకూరు అర్బన్ 63, బుచ్చిరెడ్డిపాళెం 142, మున్సిపాలిటీ 116, చేజర్ల 174, దగదర్తి 149, ఇందుకూరుపేట 234, కలువాయి 152, కావలి రూరల్ 188, కావలి అర్బన్ 450, కొడవలూరు 156, కోవూరు 236, మనుబోలు 103, ముత్తుకూరు 203, నెల్లూరు రూరల్ 96, నెల్లూరు అర్బన్ 244, పోదలకూరు 109, సైదాపురం 107, వెంకటాచలం 183, విడవలూరు 212 మంది రాజీనామా చేశారు. మర్రిపాడు, అనంతసాగరం లో మాత్రమే ఒక్కరు రాజీనామా చేశారు. ఇప్పుడు వలంటీర్లను మళ్లీ ప్రభుత్వం విధుల్లోకి తీసుకునేలా కనిపించడం లేదు. టిడిపి నేతలు చుట్టూ తిరుగుతున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.



మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలి

- అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ అస్మా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రానున్న వర్షాకాలంలో ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ అస్మా పేర్కొన్నారు. మంగళవారం పిహెచ్‌సి కేంద్ర సిబ్బందితో కలిసి మలేరియా వ్యతిరేక మాసోత్సవాల ర్యాలీ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమ కుట్టరాదు, దోమ పుట్టరాదు అనే నేనాదంతో పిహెచ్‌సి నుండి సోమశిల రోడ్డు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా, డెంగీ, ఫైలేరియా, చికున్‌గున్యా మొదలైన వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దానిపై వైద్యసిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మురుగునీరు నిల్వ ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు. పనికిరాని గుంతల్లో వాడుకలలోని బావులను పూడ్చివేయాలన్నారు. మురుగు కాలువలో పూడికతీసి నీరు పారేలా చేయాలని తెలిపారు. మరుగుదొడ్లు, గాలి గొట్టాలకు మెష్‌లు కొట్టాలని సూచించారు. ప్రతి శుక్రవారాన్ని డ్రైడేగా పాటించి ఇంటలో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ఆమెవెంట ఎంపిహెచ్ఒఎస్ సుధాకర్, ఎంపిహెచ్ ఎస్.పార్వతి, వైద్యసిబ్బంది ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

'మలేరియా'తో జాగ్రత్తలు అవసరం..

- మహిమలూరు పిహెచ్‌సి డాక్టర్ దేవానంద్



మాట్లాడుతున్న పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ దేవానంద్

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఎలాంటి వ్యాధులు దరిచేరవని మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దేవానంద్ అన్నారు. మంగళవారం మండలంలోని మహిమలూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ దేవానంద్, సబ్ యూనిట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించి మండలంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవానంద్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున మండలంలోని ప్రజలందరూ మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకొని, దోమల పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతిఒక్కరూ దోమతెరలు వాడుట వల్ల దోమల భారీ నుండి కాపాడుకోవాలని తెలియజేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించి ఇంటిలోని పాత్రలన్నింటినీ శుభ్రపరిచి నీటి నిల్వలను తొలగించడం ద్వారా మలేరియా డెంగీ భారీ నుండి రక్షించుకోగలమన్నారు. సంక్రమించే వ్యాధులపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకుని ద్వారా మండల ప్రజలందరూ సురక్షితంగా ఉండవచ్చని తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగవలెనని శుభ్రమైన పాత్రలో వేడివేడిగా ఆహార పదార్థాలు తయారు చేసుకొని తినవలేనని తెలియజేశారు. ఎవరైనా రెండు రోజులకు మించి జ్వరంతో బాధపడుతుంటే వెంటనే మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా పరీక్షలు చేయించుకొని ట్రీట్‌మెంట్ పొందగలరని తెలియజేశారు. సబ్‌యూనిట్ ఆఫీసర్ ఎస్‌కెఖాదర్‌బాషా, సిహెచ్ఒ సుగునా, పిహెచ్ఎన్ శైలజ, ఎంపిహెచ్ఎస్ సైదా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

డయేరియా నివారణపై అవగాహన

ప్రజాశక్తి-సీతారామపురం

డయేరియా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిహెచ్‌సి మెడికల్ అధికారినులు ఎ.స్వప్న, ఎం.భవ్యశ్రీలు ఆరోగ్య కేంద్ర సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సిలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున డయేరియా (వాంతులు వీరేచనలు) ప్రబలకుండా ప్రజలకు జాగ్రత్తలు చెప్పాలన్నారు. 5 సంవత్సరాల పిల్లలలో నివారించడానికి ఆశా వర్కర్లందరూ ఓఆర్ఎస్ పాకెట్స్, జింక్ ట్యాబ్లెట్‌లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మలేరియా వ్యాప్తి చెందకుండా నిల్వనీటిలో దోమలు వృద్ధి చెందకుండా, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ప్రతి గురువారం జరిగే అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్‌కు అందరికి అవగాహన కల్పించి ఇచ్చిన టార్గెట్ కంప్లీట్ చేయాలన్నారు. 2025 సంవత్సరం నాటికి టీబీ సమాజాన్ని నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. 104 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను హై రిస్క్ గర్భిణులకు, బర్త్ ప్లానింగ్‌కు, సేఫ్ డెలివరీకి వాడుకావాలన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ మజీద్, పిహెచ్ఎన్ కృష్ణమ్మ, ఎంపిహెచ్ఎస్ రియాజ్, హెల్త్ అసిస్టెంట్స్, ఎఎన్ఎం, ఎంఎల్‌పిహెచ్, ఆశాలు పాల్గొన్నారు.



స్పీకర్‌గా 'ఆనం' పేరు ఖరారయ్యేనా..?

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యుల్లో ఇప్పటి వరకు ఎవరికి లభించని అరుదైన గౌరవం ప్రస్తుతం నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఆనం రామానారాయణరెడ్డికి దక్కే అవకాశాలు ఉన్నాయని సీనియర్ టిడిపి నాయకులు పేర్కొంటున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీ తిరుగలేని అఖండ మెజారిటీతో గెలుపొందడం, వైసిపి, కాంగ్రెస్ పార్టీల కంచుకోటగా భావించే ఆత్మకూరు నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మూడు దశాబ్దాల అనంతరం ఆనం రామానారాయణరెడ్డి విజయం సాధించడంతో ఆయన పేరును అసెంబ్లీ స్పీకర్ ప్రతిపాదిత జాబితాలో ఆయన పేరు ఉన్నట్లు తెలుస్తోంది.

ఆనం రామానారాయణరెడ్డి తన రాజకీయ జీవితంలో 1983, 1985, 1999, 2004, 2009, 2019, 2024లలో నెల్లూరు సిటీ, రాపూరు, ఆత్మకూరు, వెంకటగిరి నియోజక వర్గాల నుంచి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 1983లో రాష్ట్ర క్రీడా సంస్థ చైర్మన్‌గా వ్యవహరించారు.

ఎన్‌టిఆర్ కేబినెట్‌లో రహదారులు భవనాల శాఖ మంత్రిగా పనిచేశారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఇన్‌ఫర్‌మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ శాఖ రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2009 జూలైలో మున్సిపల్, పట్టాభివృద్ధి శాఖల మంత్రిగా వ్యవహరించారు. 2012లో కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థికశాఖ మంత్రిగా కూడా వ్యవహరించారు. 2018లో వైసిపిలో చేరి 2019లో వెంకటగిరి నుండి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో వైసిపి ప్రభుత్వంలో స్పీకర్ పేర్ల జాబితాలో ఆనం పేరు కూడా ఉండడం విశేషం.

అనంతరం జరిగిన పరిణామాల్లో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరడం, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గం నుండి విజయం సాధించింది. కూటమి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కానుండడంతో మరోమారు ఆనం రామానారాయణరెడ్డి స్పీకర్ పదవి రేసులో తెరపైకి వచ్చేంది. ఆత్మకూరు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించిన వారిలో మంత్రులుగా పనిచేసిన వారు ఉన్నారే కానీ స్పీకర్‌గా ఎవరూ ఇప్పటి వరకు చేయలేదు. దాంతో నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా ఉన్న ఆనం రామానారాయణరెడ్డి స్పీకర్ అయితే ఆత్మకూరు నియోజకవర్గానికి అరుదైన గౌరవం లభించనుందని సీనియర్ నాయకులు అంటున్నారు.



ఆత్మకూరు ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి

కొండెక్కిన కూరగాయల ధరలు

- సెంచరీ దాటిన పచ్చిమిర్చి
- కొని.. తినలేకపోతున్న సామాన్యులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. కూరగాయల ధర చూస్తుంటే రోజురోజుకూ కొండెక్కుతున్నాయి. కిందకు దిగిరానంటోన్నాయి. నిన్న మొన్నటి వరకూ ఓ మోస్తరులో ఉండే ధర నేడు చుక్కలను తాకింది. మార్కెట్‌కు వెళ్లి కూరగాయలను చూస్తేనే సామాన్యుల గుండె గుభేలుమంటోంది. ఒక్కసారిగా రెండింతలు పెరగడంతో ఏం కొనలేపోతున్నామని వినియోగదారులు అల్లాడుతున్నారు. మరోవైపు పప్పు దినుసుల ధరలూ భగ్గుమంటున్నాయి. ఏ కూరగాయ కొనాలన్న కిలో రూ.80కి పైనే ఉంటోంది. ఇక ప్రయివేట్ వ్యాపారుల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎండాకాలం పేరిట మరింత ధరలు వడ్డించి విక్రయిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా 60శాతం మంది రైతులు కూరగాయల సాగు చేపట్టలేదు. వర్షాభావ పరిస్థితులతో సాగు తగ్గి ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. వంటింట ధరల మంట వంటింట్లో ఎలాంటి వంటకం చేయాలన్నా టమోట, పచ్చిమిర్చి తప్పనిసరిగా ఉండాలి. రోజువారీ వాడ కంలో కీలకమైన వీటిలో మిర్చి ధర ఘాటెక్కిస్తుంది. ఏకంగా సెంచరీ దాటేసింది. టమాటా ప్రస్తుతం రూ.50కి చేరింది. దొండ, బెండ, బీర, కాకరకాయ ధరలు భారీగానే పెరిగాయి. వంకాయ కూడా టమాటాతో పోటీపడి రూ.70కిలో పలుకుతోంది. ఇక క్యారెట్, బీన్స్, బీట్రూట్, చిక్కుడు ధరలు రూ.100 చేరువయ్యాయి. ఒకవైపు భగభగమండే ఎండలతో ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు పెరిగిన కూరగాయల ధరలు పెనుభారంగా మారాయి. వాటిని కొనుగోలు చేయడం అటుంచితే ధరలు వింటేనే ఆందోళన చెందుతున్నారు. కిలోల్లో కొనుగోలు చేసేవారు ఇప్పుడు పావు, అర కిలోలతో సరిపెట్టుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయల ధరలు పెరగడానికి ఎండల ప్రభావమే కారణమని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాకు ఎక్కువగా కర్నూలు, చిత్తూరు, బెంగళూరు, తమిళనాడు, తదితర ప్రాంతాల నుంచి కూరగాయలు దిగుమతి అవుతుంటాయి. రైతుబజార్లు, మార్కెట్లల్లో కూరగాయలు కొనడానికి వచ్చిన సామాన్య, మధ్యతరగతి ప్రజలు ధరలు చూసి బెంబేలెత్తుతున్నారు.

ధరలు ఎలా ఉన్నాయంటే..

టమోట మొదటి రకం కిలో రూ.50కు విక్రయిస్తుండగా, షాపింగ్ మాల్స్‌లో రూ.70 నుంచి రూ.80 ఉంటోంది. మార్కెట్లో కిలో పచ్చిమిర్చి రూ.100కు అమ్ముతున్నారు. బీట్రూట్ కిలో ధర రూ.40 నుంచి రూ.80కు, బంగాళదుంపలు రూ.40కు చేరాయి. ఉల్లిపాయలు రూ.30 నుంచి రూ.50కి అమ్ముతున్నారు. గతంలో చవకగా లభించిన క్యాప్సికం కిలో ధర రూ.55 నుంచి రూ.70, క్యాబేజీ కిలో రూ.40 నుంచి రూ.54, క్యాలీఫ్లవర్ రూ.30 నుంచి 45కు పలుకుతోంది. క్యారెట్ ధరలు రూ.41 నుంచి రూ.80కి పెరిగింది. రూ.20లకు లభించే ఒక కొబ్బరికాయను రూ.30, రూ.40 అమ్ముతున్నారు. కొత్తిమీర, కరివేపాకు నుంచి గోంగూర, పాలకూర, తోటకూర తది తర అన్ని ధరలూ పెరిగాయి. వంకాయ కిలో రూ.80కు చేరింది. పది నిమ్మకాయలను ప్రస్తుతం రూ.70 నుంచి రూ.90 అమ్ముతున్నారు.



చికెన్ అ(ధర)హో..



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కొద్దిరోజులుగా చికెన్ ధరలు కొండెక్కి కూర్చుంటున్నాయి. ఇటీవల వరకు రూ.200 పలికిన కేజీ చికెన్ ధర ఇప్పుడు ఏకంగా రూ.300లకు చేరడంతో సామాన్యులు పడలేత్తిపోతున్నారు. స్కిన్‌లెస్ రూ.300, బోన్ లెస్ చికెన్ కేజీ ధర రూ.350 వరకు ఉంటున్న విక్రయిస్తుండడంతో పొయ్యి మీద చేరకముందే మాంసం ధరలు మండిపోతున్నాయి. ముక్క లేనిది ముద్ద దిగని కొందరు మాంసం ప్రియులు మాత్రం కేజీ చికెన్ బదులు అరకేజీ చికెన్ తీసుకొని సర్దుకుంటున్నారు. వేసవి తీవ్రత నేపథ్యంలో కోళ్ల ఉత్పత్తులు తగ్గిపోవడంతో డిమాండ్ బాగా పెరిగింది. అందుకుగానూ చికెన్ ధరల్లో అమాంతంగా పెరగడంతో కనీసం కూరగాయలతో సరిపెట్టుకుందామనుకున్నా అవి కూడా ధరలు మండిపోతున్నాయి. ఒకటే కదా అని చికెన్‌తోనే సరిపెట్టుకుంటున్నారు. కిలో చికెన్ రూ.300 పలకడంతో మాంసాహారులను నివ్వెరపరుస్తుంది. ఎండల తీవ్రత తట్టుకోలేక కోళ్లు మృత్యువాత పడడంతో చికెన్ ధరలు అమాంతంగా పెరిగిపోతున్నాయి. కోడిమాంసం ధర కొండెక్కి కూర్చుంటుంది. డిమాండ్‌కు తగ్గ సప్లయి లేకపోవడంతో బహిరంగ మార్కెట్లో రూ.300లకు చేరుతుంది. కోళ్ల రేట్లు రోజురోజుకు పెరగడంతో ముక్కముట్ట లేక ఉండలేక సామాన్యులు విలవిలలాడుతున్నారు.

కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-అనంతసాగరం



మండలంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు నెల్లూరు చంద్ర కంప్యూటర్స్ వరల్డ్ సంస్థ బహుమతిగా అందజేశారని ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని రేవూరు, అనంతసాగరం, ఉప్పలపాడు ఉన్నత పాఠశాలల్లో 550 మార్కులు సాధించిన విద్యార్థులకు అందజేశారని ఆయన తెలిపారు. ఉప్పలపాడు ఉన్నత పాఠశాలలోని ఎస్కె సీమా 561స్కూల్ ఫస్ట్ వచ్చిన కంప్యూటర్ బహుమతిగా అందజేశారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



మండల కేంద్రంలో మంగళ వారం విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు.. ఎఎస్‌పేట తూర్పు వీధికి చెందిన శంఖవరపు శ్రీనివాసులు, మంగమ్మల కుమారుడు శంఖవరపు అశోక్ (20) డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ప్రస్తుతం ఎండాకాలం సెలవులు ఉండటంతో ఇంటి వద్ద ఖాళీగా ఉండకుండా చదువుల ఖర్చులకు పనికొస్తాయని భవన నిర్మాణ కూలీ పనులకు వెళుతూ ఆ క్రమంలోనే మంగళవారం గ్రామంలోని తహశీల్దారు ఆఫీస్ రోడ్డు వద్ద ఓ భవన నిర్మాణం పనులలో కూలిగా పని చేస్తూ సెంట్రింగ్ కోసం ఐరన్ కమ్మీలు ఇంటి పైకి మోస్తూ ఉండగా మోసే క్రమంలో ఆ కమ్మీలు పక్కన ఉన్న లెవెన్ కె.వి.హెచ్.డి లైన్ వైరులకు తగలడంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు మతదేహాన్ని అందించనున్నట్లు పోలీసులు తెలిపారు. డిగ్రీ చదువుతున్న కొడుకు మరి కొద్ది రోజుల్లో ప్రయోజికుడు అవుతాడని కలలుగన్న ఆ తల్లిదండ్రులు అశోక్ మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 598పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 513 పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 77పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్ 34ఎన్ బి34సిఆర్ 09ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న 08 పొగాకు బేళ్లను వేళానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.331కాగా కనిష్ఠ ధర రూ.204, సగటు ధర రూ.270.05 నమోదు కాగా, వేలంలో 21మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



ప్రజాశక్తి-కోవూరు : వర్షాకాలం ప్రారంభమైంది. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోవూరు వైద్యాధికారి డాక్టర్ వెంకట చలపతి సూచించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులు, చిన్నారులు, మహిళలు ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలన్నారు. విరోచనాలు, వాంతులు, మలేరియా, డెంగీ, క్షయవ్యాధులపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకునేలా వైద్య సిబ్బంది చూడాలన్నారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ఫారుక్‌అలీ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రజాఉద్యమంలో, సమాజసేవలో షేక్ గాజుల ఫారుఖ్అలీ సేవలు మరువలేనవని, అందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో షేక్ గాజుల ఫారుక్‌అలీ సంస్మరణ సభలో పలువురు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మంగళవారం స్థానిక షాదీ మంజిల్‌లో గాజులపల్లి రామిరెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంస్మరణ సభలో పలువురు మాట్లాడుతూ షేక్ గాజుల ఫరూక్‌అలీ సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని, ఆయన అనేక ప్రజా ఉద్యమాలలో స్వచ్ఛందంగా పాల్గొని జనానికి సైన్స్ విజ్ఞానాన్ని అందించారన్నారు. అక్షరాస్యత ఉద్యమంలో ఆరోగ్య దీపం కార్యక్రమంలో స్వచ్ఛంద రక్తదాన ఉద్యమంలో రక్తదాన అవగాహన కార్యక్రమాలలో ప్రజలకు జబ్బులు వచ్చి ఆరోగ్యం చెడిపోయి వారు ఇబ్బంది పడే పరిస్థితుల నుండి అసలు జబ్బులు రాకుండా ఏ విధంగా చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారని గుర్తు చేస్తూ వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు



మాట్లాడుతున్న నాయకులు

షేక్ దస్తగిరి అహ్మద్, జిల్లా కార్యదర్శి వడ్డే చక్రపాణి, రాష్ట్ర అధ్యక్షులు కుమ్మిత శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గౌస్ బాషా, మేకపాటి రాజమోహన్ రెడ్డి డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ఆకుల నర్సింహారెడ్డి, డాక్టరు శ్యాంప్రసాద్, డాక్టర్ వేణుగోపాల్, వేణు నర్సింగ్ హోమ్ ఐక్య ఉపాధ్యాయ రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు ఫణీంద్ర, గాజుల రామతుజని, మున్నా, శ్రీనివాసులు, భోగ్యం, మాజీ మండల విద్యాశాఖ అధికారి మోహన్ రావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, జెవివి కార్యకర్తలు, యుటిఎఫ్ కార్యకర్తలు, మిత్రులు పాల్గొన్నారు.



అంజనాద్రిని సన్మానిస్తున్న నాయకులు

సుంకర అంజనాద్రికి సన్మానం

ప్రజాశక్తి-వరికుంటపాడు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుంకర అంజనాద్రిని మంగళవారం వరికుంటపాడు ఎస్‌సి కాలనీకి చెందిన పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ విజయంలో కీలకపాత్ర వహించడంతో పాటు జన్మభూమి కోసం ఎంతో కృషి చేసిన సుంకర అంజనాద్రిని తాము ఎప్పుడూ మరువలేమని కొనియాడారు. గ్రామ అభివృద్ధిలో సొంత నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పించిన ఘనత వారి కుటుంబ సభ్యులకు దక్కుతుందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వ పథకాలు అందరికీ అందించడంతోపాటు, గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన్ను వారు కోరారు. కార్యక్రమంలో గోచిపాతల రవి, బక్క శ్రీను, నందిపోగు బాలయ్య, చంచల భోజయ్య, గొల్లపల్లి జయరావు పాల్గొన్నారు.

అమ్మవారి జాతరపై సమీక్ష



ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నం శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంపై మంగళవారం ఆలయ ఇఒ శాంతయ్య మండలస్థాయి అధికారులు, గ్రామ పెద్దలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌ఓ రమేష్, ఎంపిడిఒ సాయిలహరి పర్యవేక్షణ అధికారులకు సలహాలు సూచనలు అందజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామపెద్దలతో కలిసి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ 13వ తేదీ నుండి 24వ తేదీ వరకు శ్రీ చాముండేశ్వరి అమ్మవారి బరహోత్సవాలు జరుగుతాయని, ముఖ్యంగా 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు అమ్మవారి జాతర మహోత్సవం వైభవంగా జరుగుతుందని భక్తులందరూ పాల్గొని అమ్మవారి కటాక్షం పొందాలని సూచించారు. అదేవిధంగా అమ్మవారి వాల్ పోస్టర్‌ను గ్రామ పెద్దలు కొండూరు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వెమిరెడీ దంపతులు ఆవిష్కరించడం సంతోషదాయకమని తెలిపారు. కార్యక్రమంలో కొండూరు వెంకట రమణరెడ్డి, గుండాల కృష్ణారెడ్డి, బొద్దుకూరు సుధీర్, గంగపట్నం సర్పంచ్ నిరంజన్‌నాథ్, పుటికం సూర్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక వైద్యశాలను జిల్లా క్షయ, కుష్టు నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలీ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలో జరుగుతున్న అడల్ట్ బీసీజీ టీకాకు సంబంధించిన రికార్డులను పరిశీలించి పలు సూచనలు బాధ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఖాదర్‌వలీ మాట్లాడుతూ క్షయవ్యాధిని నివారించేందుకు అడల్ట్ బిసిజి టీకాలను ప్రజలు వేసుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన వారిలో ఇంతకుముందు టిబి వచ్చినవాళ్లు, షుగర్ వ్యాధిగ్రస్తులు, పొగాకు అలవాటు ఉన్నవారు 60యేళ్లు పైబడిన ప్రతిఒక్కరూ ఈటె కానీ వేసుకోవచ్చని



రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ ఖాదర్‌వలీ

తెలిపారు. ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షలు మందుల పంపిణీ వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించమని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జిహారిక, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ రాజశేఖర్, సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుతో 'ఆనం' భేటీ

- సిఎం చంద్రబాబును శాలువాలతో సత్కరించిన ఆనం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అమరావతి ఉండవల్లిలో చంద్రబాబునాయుడు నివాసంలో ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును మాజీమంత్రి, ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబును ఆనం రామనారాయణ రెడ్డి శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం ఆనం కుమార్తె ఆనం కైవల్యారెడ్డి కూడా చంద్రబాబుకు శాలువా కప్పి సత్కరించారు. వీరివెంట టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరు గిరినాయుడు, తదితరులున్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఇఒ-2 మస్తాన్‌వలీ

ప్రయివేటు పాఠశాలల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రయివేటు పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీ, తన బృందం తనిఖీ చేశారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలీ, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి బాలకేశవులు, శివరామి రెడ్డితో కూడిన బృందం అన్ని ప్రయివేటు పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారుల బృందం ప్రయివేటు పాఠశాలల్లో మౌలిక వసతులును, బోధనా సిబ్బంది అర్హతలను, పాఠశాలల వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫిట్నెస్ సర్టిఫికెట్లు, పాఠశాల అన్ని రికార్డులను తనిఖీ చేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిలబస్ పాఠ్యపుస్తకాలను బోధించాలని ప్రతి ఒక్కటి ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అమలు చేయాలని యాజమానులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ అలీమ్ పాల్గొన్నారు.

ఆశాలు నిబద్ధతతో విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆశా వర్కర్లు నిబద్ధతతో కూడిన విధులు సక్రమంగా వినియోగించుకోవాలని గండిపాలెం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ శివకల్పన కోరారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆశ వర్కర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ జిల్లా ఉన్నతాధికారులు అమలు చేసిన ఆదేశాలను నిబద్ధతతో పాటించాలని ఆమె కోరారు. వివిధ రోగాల పారిన పడిన వయోవృద్ధులు, వితంతువులు, చిన్నారులకు వ్యాధి నిరోధిక టీకాలు అందించాలన్నారు. గ్రామాలలో ప్రతిరోజు గర్భిణులు బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ కాన్పులు కచ్చితంగా ప్రభుత్వ వైద్యశాలలోనే జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్య



మాట్లాడుతున్న సిబ్బంది

సిబ్బంది కె.వెంకటసుబ్బయ్య, చెన్నయ్య, అంకమ్మ, ఎఎన్‌ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

కన్నీరు పెట్టిస్తున్న ఉల్లి..!

-కిలో ఉల్లి 45 రూపాయలు



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఉల్లి గడ్డలు తరిగితే ఆ ఘాటుకు కన్నీరు రావడం సహజం. ప్రస్తుతం కోయకుండానే ఉల్లి గడ్డలు కన్నీరు పెట్టిస్తున్నాయి. అందుకు కారణం ఉల్లి గడ్డల ధరలు మళ్లీ పెరగడమే. రెండు వారాల క్రితం వరకు కిలో ధర రూ.15 పలికిన ఉల్లి ధర ప్రస్తుతం ఏకంగా రూ.50కి ఎగబాకింది. కూరగాయలు కొనాలంటేనే పేద ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఈ నేపథ్యంలో నిన్నమొన్నటి వరకు తక్కువగా ఉన్న ఉల్లి ధరలు తాజాగా పెరగడంతో పేదలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో కిలో ఉల్లి పాయల ధర రూ.45నుంచి రూ.50 వరకు పలుకుతోంది. అక్కడితో ఆగకుండా ఉల్లి ధర ఎగబాకుతోండడంతో సామాన్య ప్రజలు కొనలేక పో తున్నారు. ప్రతి కూరలోనూ ఉల్లి గడ్డలు తప్పనిసరిగా వాడాల్సిందే. ఒక్క మాటలో చెప్పాలంటే ఉల్లిగడ్డ లేకుండా కూరను ఊహించలేం. ఉల్లిగడ్డ వేయని కూర తి నేందుకు రుచించదు. ఈ నేపథ్యంలో ఉల్లి ధర పెరగ డంతో కొనలేక మధ్య తరగతి ప్రజలు నలిగి పోతున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. ఫలితంగా ఉల్లిధర కొండెక్కి కూర్చుందని వ్యాపారస్తులు చెబుతున్నారు. పైగా ఉల్లి ధరలు రోజురోజుకీ పైకి ఎగబాకు తుండడాన్ని పరిగణలోకి తీసుకొని వ్యాపారులు అక్రమ నిల్వలు చేస్తు న్నట్లు సమాచారం. రాష్ట్రంలోని తాడేపల్లిగూడెం ఉల్లి మార్కెట్ దేశ వ్యాప్తంగా ఫేమస్. ఈ మార్కెట్టుకు షోలా పూర్, నాసిక్, పూణే, అహ్మద్‌నగర్ ప్రాంతాల నుంచి నిత్యం కనీసం 450-500 టన్నుల వరకు ఉల్లి దిగుమతులు అవుతుంటాయి. ఈ మార్కెట్‌కు ప్రస్తుతం రోజుకు కేవలం 240 టన్నుల ఉల్లి మాత్రమే దిగుమతి అవుతోంది. దాంతో గత వారం రోజులుగా ఉల్లి ధరల్లో మార్పులు వచ్చినట్లు తెలుస్తోంది. వారం క్రితం రిటైల్ మార్కెట్‌లో కిలో రూ.15 నుంచి రూ.20 వరకు ధర పలికిన ఉల్లి ప్రస్తుతం మూడు రెట్లు పెరగడం గమనార్హం. అంటే కిలో ఉల్లి గడ్డలు రూ. 45-50కి చేరుకొంది. మరో వైపు కూరగాయల ధరలు సైతం రెట్టింపయ్యాయి. వేసవి ఎండల తీవ్రత కూరగాయల సాగుకు తీవ్ర నష్టం కల గజేశాయి. అధిక ఉష్ణోగ్రతలకు పూత మాడిపోయి దిగు బడులు పడిపోవడంతో, ధరలకు రెక్కలొచ్చాయి. ఇంకో వైపు పప్పు, ఉప్పు వంటి నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశానికి ఎగబాకాయి. పెరిగిన ధరలతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. ప్రస్తుతం ధర పెరగ డంతో సామాన్యులకు ఉల్లి దూరం అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకుని ఉల్లి ధరలను అదుపు చేయాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు. ఏదేమైనా నిన్నమొన్నటి వరకు కిలో రూ.15 పలికిన ఉల్లి నేడు ఏకంగా రూ.45కు చేరుకోవడం గమనార్హం.

డిప్యూటేషన్‌లను రద్దు చేయాలి..!

..ఖాళీ లేకపోవడంతో
డాక్టర్లకు నిరాశ...
..కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలి
..సిబ్బందికి ప్రజా సేవపై
అవగాహన ఇవ్వాలి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫైల్ ఫొటో

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు సంపూర్ణ వైద్యం అందించాలంటే12 మంది వైద్యులు ఉండాలి.ఏడుగురు వైద్యులు మాత్రమే ప్రజలకు సేవలు అందించేవారు. వెనుకబడిన మెట్ట ప్రాంతం దౌర్భాగ్యం ఏమిటో వారిలో ముగ్గురు డిప్యూటేషన్‌లపై వివిధ ప్రాంతాలకు వారికి నచ్చిన ప్రాంతాలకు పోస్టులు లేకపోయినా వెళ్లారని ఆరోపణ వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా మహిళలకు సేవలు అందించే గైనకాలజిస్ట్ డిప్యూటేషన్ పై వెళ్లడంతో కాన్పులకు వచ్చే గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీతారాంపురం, ఉదయగిరి, దుత్తలూరు మండలాలకు చెందిన వివిధ అనారోగ్యాలతో బాధపడే ముఖ్యంగా మహిళలు ప్రతినిత్యం ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం వస్తారు సరైన సదుపాయాలు ఉన్న వైద్య సిబ్బంది లేకపోవడంతో సుదీర్ఘ ప్రాంతాలైన ఆత్మకూరు, నెల్లూరు ప్రయివేటు వైద్యశాలలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. గతంలో గైనకాలజిస్ట్ సేవలందించే సమయంలో నెలలో సుమారు 30,40 కాన్పులు అయ్యేవి. ఇటీవల ఓ మహిళకు ఆపరేషన్ చేసి మండల ప్రజలు మన్ననలను పొందారు. ఇప్పుడు మహిళా డాక్టర్ డిప్యూటేషన్ పై వెళ్లడంతో కనీసం పది కాన్పులు కావడం లేదు. ప్రయివేట్ ఆస్పత్రులపై ఆధారపడి నిరుపేదలు వేలాది రూపాయలు లను చెల్లిస్తున్నామని ఆవేదన చెందుతున్నారు. డిప్యూటేషన్ పై వెళ్లిన వైద్యులకు స్థానికంగా జీతాలు చెల్లిస్తూ ఉండడంతో వారి పోస్టులు వైద్యశాలలు ఖాళీగా లేకపోవడంతో సేవ చేసేందుకు వచ్చే వైద్యులు నిరాశ చెందుతున్నారు.

కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలి

డిప్యూటేషన్‌లపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి వెళ్లిన వారి డిప్యూటేషన్ రద్దు చేసి ఉదయగిరి మెట్ట ప్రాంత ప్రజలకు సేవలు అందించేందుకు వచ్చే వైద్యులకు అవకాశం కల్పించి వైద్యుల కొరత తీర్చి మెరుగైన వైద్యం అందించాలని పట్టణ ప్రజలు ప్రజా సంఘాలు కోరుతున్నారు. మెట్ట ప్రాంతంలో అన్ని వసలతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నిర్మితమై ఉంది. గతం కన్నా ఏడాదిన్నర నుంచి ఏడు మంది డాక్టర్లతో మెట్ట ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రజల మన్నులను పొందారు. ఇక్కడికి వచ్చిన కొందరు డాక్టర్లు డిప్యూటేషన్ పై వెళ్లడంతో మెట్ట ప్రాంత ప్రజలకు వైద్యం దూరమైంది.

అవగాహనతో మెరుగైన వైద్యం...

వైద్యశాలకు వచ్చే వారిపై వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో వైద్యం అందించేలా సమావేశాలు నిర్వహించి ప్రతి సిబ్బందికీ అవగాహన కల్పించాలి. దాంతో సిబ్బందిలో దురుసుతనం తగ్గి సేవా భావంతో మెట్ట ప్రాంత ప్రజలకు వైద్య సేవలు దించేందుకు ఉపయోగకరంగా ఉంటుందని పట్టణ ప్రజలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

వైద్యులు తిరిగి వచ్చేంతవరకు
ఉద్యమాలకు సిద్ధపడుతున్నాం
దస్తగిరి అహ్మద్:జెవివి

ఉదయగిరి మెట్ట ప్రాంతంలో వైద్యుల కొరత వెంటాడుతున్న ఇక్కడున్న వారు డిప్యూటేషన్ పై ఇతర జిల్లాలకు జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలకు వెళ్లడం విడ్డూరంగా ఉందని జిల్లా ఉన్నత అధికారులు కలెక్టర్ స్పందించి డిప్యూటేషన్ తొలగించి విధులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో ఉదయగిరిలోని పోస్టులను ఖాళీగా చూపి మెట్ట ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు వచ్చే వారికి అవకాశం కల్పించాలని కోరారు.

పత్రికలో కథనం వచ్చినా
నేటికి చర్యలు లేకపోవడం బాధాకరం
ఫర్దిన్ బాషా సిపిఎం మండల కార్యదర్శి

ఉదయగిరి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ మహిళ డాక్టర్ ను ఉదయగిరికి వచ్చేలా చేయాలని ఆమె ఎన్నో ఆపరేషన్లు చేశారని మహిళలు ఆమె వైద్యంపై అనేక నమ్మకాలు పెట్టుకున్నారని అలాంటి వారిని ఇతర ప్రాంతాలకు పంపడం బాధాకరమన్నారు. మహిళా డాక్టర్లు లేక అనేకమంది ఇతర ప్రాంతాలకు పోవాల్సిన దుస్థితి ఎదురవుతుందని మహిళలను చూసే కాన్పులు చేసే డాక్టర్ ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. నూతనంగా వచ్చే రాజకీయ ప్రజా ప్రతినిధులు ఎవరైనా సరే డాక్టర్లు నియామకం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ప్రమాణ స్వీకారానికి తరలిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి-విడవలూరు

జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా మండలం నుంచి భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు ప్రమాణ స్వీకారానికి పయనమయ్యారు. మండలంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించుకుంటున్నారు. ప్రమాణ స్వీకారం జరిగే సమయంలో పెద్ద స్క్రీన్‌లు మండలంలో ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించుకుంటున్నారు.



విజయవాడ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బస్సు


సన్మానిస్తున్న దృశ్యం

తండ్రీ కూతుళ్లకు సన్మానం

ప్రజాశక్తి-కావలి.

ఆదివారం రాత్రి జరిగిన "సంయుక్త కూచిపూడి, జానపద నృత్యోత్సవం" ఎంతో ఘనవిజయం అందుకున్న శుభ సందర్భంగా మంగళవారం సంయుక్త సేవాసంస్థ సభ్యులు ఎం చంద్రశేఖర్ - లక్ష్మీ ప్రసన్న దంపతులు, అజిత్ బాబు, ఎంవిఎన్ ప్రసాద రావులు ' నాట్య గురువు లికితను, ఆమె తండ్రి సురేంద్రలను అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్, అజిత్ బాబు, ప్రసాదరావులు మాట్లాడుతూ సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు లికిత ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి,జానపద నృత్యోత్సవం ఎంతో ఘన విజయాన్ని అందుకుందని తెలిపారు. ఒక్క సంవత్సర కాలంలోనే విద్యార్థులకు ఎంతో చక్కగానా ట్యశిక్షణ అందించడం గొప్ప విషయమని తెలిపారు. చిన్నారులు ఎంతో అధ్భుతంగా నృత్యాలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రదర్శించబడిన శ్రీ శ్రీనివాస - పద్మావతీ దేవి కళ్యాణం నృత్య రూపకంలో నటించేందుకు తమకు అవకాశం కల్పించినందుకు నాట్య గురువు లికితమ్మకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి సన్మానించారు. లిఖితమ్మకు వెన్నంటే ఉంటూ ప్రోత్సాహిస్తున్న ఆమె తండ్రి సురేంద్రను కూడా సన్మానించి అభినందించారు. లిఖిత మాస్టర్ రాబోయే రోజుల్లో మరెంతో మందికి నాట్య శిక్షణ ఇచ్చి దేశ, విదేశాల్లో కూడా ప్రతిభను చాటాలని తెలిపారు. సంయుక్త నృత్య కళా నిలయం ద్వారా చేపట్టే కార్యక్రమాలకు తమ సపోర్టుఎప్పుడూ ఉంటుం దని తెలిపారు.



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-కావలి

లక్ష్మి కృష్ణా రావు విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 1976 నుంచి 1981 వరకు చదివిన పూర్వ విద్యార్థులు మంగళ వారం మొక్కలు నాటారు. పూర్వ విద్యార్థి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పల్లెబోయిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారకానాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని, పూర్వ విద్యార్థులను అభినందించారు. పాఠశాలను వదిలి 43 సంవత్స రాలైన ఇంకా అనుబంధం కొనసాగించడం అభినందనీయ మన్నారు. మురళీకృష్ణ మాట్లాడుతూ, తాము వీబీహెచ్ ఎస్ -81 పేరుతో సంస్థను రిజిస్టర్ చేయించామని, పట్టణం అంతటా మొక్కలు నాటేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రోసిరెడ్డి, సాయి, రియాజ్, మాలకొండలరావు, శివకుమార్, రెడ్డి, రాజాశేఖర్, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌ను కలిసిన 'అళహరి'

ప్రజాశక్తి-కావలి.

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను మంగళగిరి పార్టీ కార్యాలయంలో మంగళవారం కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ కలిసి శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. జరిగింది. ఈసందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ మా అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్‌ను మంగళగిరి పార్టీ కార్యాలయంలో కలిశారు. పిఠాపురం ఎమ్మెల్యే గా రికార్డు స్థాయి మెజారిటీతో విజయ దుందుభి మోగించి, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు 100శాతం స్ట్రైక్ రేట్ తోవిజయం సాధించినందుకు వారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారని తెలిపారు.



బంగినపల్లి @ రూ. 70 వేలు

ప్రజాశక్తి- కందుకూరు

బంగినపల్లి మామిళ్ల ధర పైపైకి దూసుకుపోతోంది. టన్ను బంగినపల్లి మామిళ్ల ధర సోమవారం 70 వేలు పలికింది. అంతర్ రాష్ట్ర వ్యాపారులు తమకు తగినన్ని బంగినపల్లి మామిడి లభించకపోవడంతో రోజురోజుకు ధర పెంచుతున్నారు. కందుకూరు నియోజకవర్గం లోని ఉలవపాడు ప్రాంత దళారులు బంగినపల్లి మామిళ్లను మన రాష్ట్రంలోని వివిధ నగరాలతో పాటు హర్యానాలోని బిలాస్‌పూర్, మహారాష్ట్రలోని నాగపూర్ చత్తీష్‌ఘడ్‌లోని గురుగావు వంటి అంతర్ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. నాణ్యత కలిగిన బంగినపల్లి మామిళ్లకు రూ. 70 వేల ధర పలుకుతుండగా కాస్త తక్కువ నాణ్యత కలిగిన కా యలకు 50 వేల నుంచి 60 వేల రూపాయలు ధర పలుకు తు న్నాయి. నెల్లూరు జిల్లాలోని మామిడి తోటల్లో బంగినపల్లి మామిడి రకం చెట్లు 75శాతం వరకు ఉంటాయి. ప్రతికూల వాతావరణం వల్ల ఈసారి బంగినపల్లి మామిడి దిగుబడి 15శాతం మాత్రమే ఉంది. పంట లేకపోవడంతో ధరలకు రెక్కలు వచ్చాయి. రైతులకు ఆదాయాలు వచ్చేందుకు అవకాశం ఏర్పడింది.



ఇంటూరితో మట్లాడుతున్న నారా లోకేష్

లోకేష్‌ను కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు

టిడిఎల్పి సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిని నారా లోకేష్‌ని ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు మంగళవారం కలిశారు.కందుకూరు విషయాలు వారిద్దరు మాట్లాడుకున్నారు.

అటవీ సందప అక్రమ తరలింపు

అధికారుల తీరుపై గ్రామస్తుల పెదవి విరుపు

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలో విస్తారంగా ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో ఉన్న అటవీ సందపను కొందరు అధికారులు రాత్రికి రాత్రి అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఆక్రమాలని అడ్డుకున్న కిందిస్థాయి అధికారిని బెదిరించి సంపదని స్వాహా చేస్తున్నారు. ఈ అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులకి ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించకపోవడంతో లక్షలాది రూపాయల విలువైన కలపని కారు చౌకగా అమ్ముకొని తిలాపాపం తలా ఒకరు అన్న చందంగా అటవీ సంపదని ఆరగిస్తున్నారు. మండలంలో మోచర్ల ,తెట్టు ,శాంతి నగరం, అడవి లక్ష్మీపురం ,అడవి రాజుపాలెం ,అమ్మవారిపాలెం, ఆర్ సి అగ్రహారం, మొగులూరు, పొట్లూరు ,పాజర్ల గ్రామాల పరిధిలో వేలాది హెక్టార్ల రిజర్వ్ ఫారెస్ట్ భూములు ఉన్నాయి. జామాయిల్ కర్ర సాగవుతోంది. వేపుగా ఎదిగిన జామాయిల్ కర్రని రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ అధికారుల స్థాయిలో ఉన్న ఓ అధికారి చక్రం తిప్పి గత మూడు నెలలుగా కలపని రాత్రికి రాత్రే అమ్ముకుని జేబులు నింపుకుంటున్నారు. కొందరు దళారులు రాత్రి సమయంలో ట్రాక్టర్లను తీసుకుని వచ్చి కూలీలు చేత కర్ర నరికించి టన్నుల కొద్ది కలపని తరలించుకొని పోయి కందుకూరు, కావలి పట్టణాల్లో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. సుమారు రూ. 50 లక్ష ం విలువ చేసే కర్ర ని అమ్ముకొని జోబులు నింపుకుంటున్నట్లు రిజర్వ్ ఫారెస్ట్ భూములు చుట్టూ ఉండే గ్రామస్తులు చెబుతున్నారు. టన్నుల కొద్ది జామాయిల్ కర్ర తెట్టు ,మోచర్ల బీట్ ఆఫీసర్ ధనలక్ష్మి తన సిబ్బందితో చాకచక్యంగా అక్రమంగా తరలిపోతున్న జామాయిల్ కర్ర లోడ్ మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో జామాయిల్ కర్ర అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసి గుడ్లూరు బీటు అధికారి చిరంజీవికి అప్పగించారు. ఆయన పై అధికారి కావలిలో నివాసముంటున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మోహన్ రావు కి ఫిర్యాదు చేశారు. జామాయిల్ కర్ర అక్రమ రవాణా పై విచారణ జరపాలని రేంజ్ ఆఫీసర్ అధికారులని ఆదేశించారు. అక్రమ రవాణా వ్యాపారస్తుల దగ్గర ముడుపులు మరిగిన అధికారులు విచారణ పేరుతో స్మగ్లర్లను పట్టుకున్న డేటు అధికారిని కేసు ఉపసం హరించుకోవాలని ఒత్తిడి చేశారు. రైతులకు చెందిన కర్రగా గుర్తించాలని బీటు అధికారిని వేధిస్తూ వచ్చారు. మాట వినకపోవడంతో ఆమెను రేంజ్ ఆఫీసుకు పిలిపించి బెదిరించారు. గతంలో మాట వినని మునమ్మా అనే బీట్ ఆఫీసర్ ని సస్పెండ్ చేయించి ఉన్నానని రేంజ్ అధికారి హెచ్చరించారు. చెప్పిన మాట వినకపోతే మీరు కూడా సస్పెండ్ అవుతారని గుర్తు చేశారు. దీంతో తెట్టు, మోచర్ల బీట్ ఆఫీసర్ ధనలక్ష్మి గుడ్లూరు మండలంలో ఫారెస్ట్ భూముల్లో జరుగుతున్న అక్రమాలు అవినీతి గురించి అధికారుల పనితీరు గురించి ఉన్నతాధికారులకు తెలియజేయడంతో పరిస్థితి సద్దుమడిగింది. తాత్కాలికంగా అక్రమ రవాణా ఆగినా అడవి కలప అక్రమ రవాణా చేయటం వల్ల సుమారు 50 లక్షలు అవినీతి జరిగినట్టు అడవి శాఖ అధికారులలో చర్చ జరుగుతుంది. ఈ అవి నీతి పై సమగ్ర విచారణ జరపాల్సి ఉంది.



అటవీ కలపను ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తున్న దృశ్యం

కందుకూరులో పడకేసిన పారిశుధ్యం

ప్రజాశక్తి-కందుకూరు :

కందుకూరు పట్టణంలో పారిశుధ్య పరిస్థితలు అధ్వానంగా ఉన్నాయి. పట్టణంలోని గొందిలో చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. మురుగును తొలగించడానికి అధికారులు తీసుకుంటున్న చర్యలు ఏమీ లేవని ప్రజలు విమర్శిస్తున్నారు. కందుకూరు మున్సిపాలిటీలో ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజు జరుగుతున్నప్పటికీ మున్సిపాలిటీ చెత్త కుండీలు నిండి రోడ్లపై చెత్త దొడ్లాడుతున్న మున్సిపల్ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు. గతంలో చెత్తకుండీలు వద్ద చెత్త కనిపించిన ఫోటో పేపర్లో వస్తే అధికారులు అది అవమానంగా భావించి శుభ్రంగా పెట్టడానికి చర్యలు తీసుకున్నారు. ఉదయాన్నే క్లీన్ చేసినా చెత్త కుండీల వద్ద సాయంత్రానికి మళ్లీ చెత్త పడితే చూడడానికి అసహ్యంగా ఉంటుందని భావించిన అధికారులు రెండోసారి కూడా క్లీన్ చేయించే చర్యలు తీసుకున్నాను. ఆ పరిస్థితులు ఇప్పుడు కందుకూరులో కనిపించట్లేదు. కాలవలు పూడికతో నిండిపోయాయి. మురు గనీరు ప్రవహించకుండా అడ్డంకులు కలిగిస్తున్నాయి. దీంతో దోమల స్వైర విహారం కొనసాగుతోంది. కొత్తగా ఎంఎల్ఎగా ఎన్నికైన ఇంటూరి నాగేశ్వరరావు పారిశుధ్య పరిస్థితులపై ప్రత్యేక దష్టి పెట్టి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ప్రజలు ఎదురుచూస్తున్నారు.



పేరుకుపోయిన చెత్త